డీఈవోలను అభినందిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య అధికారి యోగితారాణా

కృత్రిమమేధ బోధనలో జిల్లా అత్యుత్తమ ప్రతిభ

- డీఈవోను సత్కరించిన రాష్ట్ర విద్యాశాఖ

నాగర్‌కర్నూల్ రూరల్, మే 5 : జిల్లాలో కృత్రిమ మేధతో కూడిన విద్య బోధనకు 22పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఆన్ లైన్ నమోదు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా డీఈవో రమేశ్‌కుమార్‌ను అభినందించి శాలువాతో సత్కరించి మెమోంటోను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత విద్యాసంవత్సరం పైలట్ ప్రాజెక్టు కింద ఏఐతో కూడిన బోధనకు ఎంపిక పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతులు 285 మంది విద్యార్థులను ఆన్‌లైన్ నమోదు చేసి వందశాతం ప్రతిభ చాటుతున్న జిల్లా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన డీఈవోల సమావేశంలో నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల విద్యార్థులను వందశాతం అంతర్జాలంలో పాఠ్యాంశాలను బోధించి విజయవంతంగా అమలుపర్చిన ఆయా జిల్లాల డీఈవోలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి అభినందించి శాలువాతో సత్కరించారు. జిల్లా కృత్రిమ మేధ బోధనలను అత్యుత్తమ స్థానంలో నిలిచేలా కృషిచేసిన సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, హెచ్ఎం, ఆయా పాఠశాల ఉపాధ్యాయులను డీఈవోను అభినందించారు.

అమెజాన్‌లో నకిలీలలు.. ఖంగుతిన్న వినియోగదారుడు

నకిలీ ఏరియల్ డిటర్జంట్ పౌడర్

కల్వకుర్తి, మే 5 : అమెజాన్‌లో ఏరియల్ డిటర్జంట్ పౌడర్ ఆర్డర్‌చేసిన వినియోగదారుడికి ఏరియల్ డిటర్జంట్ పౌడరే వచ్చింది. కాక పోతే ఇందులో పెద్ద తిరకాసు వచ్చి పడింది. ప్యాకింగ్ అంతా బాగానే ఉంది. విప్పిచూసిన తర్వాత అసలు విషయం బయటపడింది. కల్వకుర్తి పట్టణం తిలక్‌నగర్ కాలనీకి చెందిన శ్రీవర్ధన్ రెడ్డి(పేరుమార్చాం) ఏప్రిల్ 30న ఫ్రంట్‌లోడ్ వాషింగ్ మిషన్ కోసం ఏరియల్ 4కిలోల వాషింగ్ డిటర్జంట్ పౌడర్ బుక్ చేశారు. 4 కిలోలవాషింగ్ పౌడర్‌కు అదనంగా 2కిలోల ఆఫర్ ఉండటంతో వినియోగదారుడు శ్రీవర్ధన్ రెడ్డి క్రెడిట్‌కార్డు ద్వారా రూ.987 డబ్బులుచెల్లించి డిటర్జంట్ పౌడర్ బుక్ చేశారు. సోమవారం డెలివరీ బాయ్ బుక్‌చేసిన డిటర్జంట్ పౌడర్ ప్యాక్ తెచ్చిచ్చాడు. ప్యాక్ విప్పి చూశాడు. లోపల సాధారణ పాలిథిన్ కవర్‌లు మూడింటిలో రెండు కిలోల చొప్పున డిటర్జంట్ పౌడర్ ఉంది. ప్యాక్ ఇలా ఉంది.. రాదు కదా అనే అనుమానంతో డిటర్జంట్ పౌడర్ వచ్చిన డబ్బాను పరిశీలించగా కాస్త ఆలస్యంగా అసలు విషయం అర్థమైంది. ARIEL బదులు ARIAL అని ఉంది. వెంటనే కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి మాప్‌లో డిటర్జంట్ డబ్బా ఫొటోలు అప్‌లోడ్‌చేశాడు. మిస్టేక్ జరిగింది, మీరు చెల్లించిన డబ్బులు ఐదారు రోజుల్లో మీ ఖాతాలో జమ అవుతాయని చావు కబురు చల్లగా చెప్పారు. విషయం ఏమిటంటే సేమ్ డబ్బాతో ఒకే ప్రింటింగ్‌తో ఒక్క అక్షరం తేడాతో అసలును కాపీ కొడుతూ నకిలీ వస్తువులు కూడా అమెజాన్ లాంటి ట్రస్టెట్ యాప్‌లో కూడా వస్తుండటం ఆశ్చర్యకరం. ఆన్‌లైన్ షాపింగ్‌పై చాలా జాగ్రత్తగా ఉండాల్సిందే.

కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వేయనివ్వడం లేదు

తాసీల్దార్‌కు బండోన్‌పల్లి గ్రామస్తుల ఫిర్యాదు

తాసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బండోన్‌పల్లి గ్రామస్తులు

వెల్దండ, మే 5 : కాలనిలో రోడ్లు , డ్రైనేజీలు నిర్మించకుండా కొంత మంది పట్టాదార్లు అడ్డుకుంటున్నారని బండోన్‌పల్లి గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ కార్తీక్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. మండలంలోని బండోన్‌పల్లి గ్రామంలో 28మందిని రుపేదలకు 1995లో అప్పటి ప్రభుత్వం 300 సర్వే నెంబర్‌లో 2.10ఎకరాలలో పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకు నేందుకు అనుమతి ఇవ్వడంతో చాలామంది దళితులు ఇండ్లు నిర్మించుకున్నారు. అయితే అప్పటినుంచి ఆ ఇండ్లకు రోడ్లు గానీ, డ్రైనేజీలుగానీ నిర్మించకుండా గ్రామానికి చెందిన భూమిపట్టాదార్లు సుధాకర్‌రెడ్డి, కొండల్‌డ్డి అడ్డుపడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు నిరంజన్, కిషోర్, అర్జున్, రత్నం, దేవయ్య, అంజయ్య, కళమ్మ, బాలమ్మ, అనసూయ, తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

ఘనంగా కార్ల్‌మార్క్స్‌జయంతి

నాగర్‌కర్నూల్ రూరల్, మే 5 : కార్ల్ మార్క్స్ స్ఫూర్తితో దోపిడీ లేని సమాజనిర్మాణకై పోరాడాలని సీపీఎం మండల నాయకులు అజ్జపాగ సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని బొందలపల్లి గ్రామంలో కార్ల్ మార్క్స్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జీవా, బద్రి, మధు, నరేశ్, బాలస్వామి, సింగోటి పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

ఉప్పునుంతల, ఏప్రిల్ 5 : ఇందిరమ్మ ఇళ్ల పేట అధికార పార్టీ నాయకులు అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని సోమవారం ప్రజావాణిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్‌రావు కలెక్టర్ సంతోష్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.తాసీల్దార్‌తో అనుమతులు తీసుకొని అక్రమంగా ఇసుకను తరలిస్తూ డబ్బులు కాజేస్తున్నారన్నారు.

విద్యార్థులకు సన్మానం

లింగాల, మే 5 : పదిఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్టీ బాలుర హాస్టల్ విద్యార్థులకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఫిరంగి శాలువాలతో సన్మానించారు. ఎస్టీవసతిగృహంలో ఉంటూ స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన శివకు 600/ 542 మార్కులు, స్వధన్ సింగ్‌రాథోడ్ 527, యశ్వంత్‌రాథోడ్ 525, చరణ్ కు 501 మార్కులు సాధించారు. కార్యక్రమంలో ఏటీడీవో యాదమ్మ, డిప్యూటీ ఈవో శంకర్, ఏసీఎంవో తిరుపతయ్య పాల్గొన్నారు.

అచ్చంపేటలో ట్రాఫిక్‌జామ్

అచ్చంపేట టౌన్, మే 5 : పట్టణంలో బొడ్రాయి ఉత్సవాలు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఉండే వారి బంధువులు, ఆడపడుచులు తరలి రావడంతో ఒక్కసారిగా పట్టణంలోని మహబూబ్‌నగర్–శ్రీశైలం ప్రధాన రహదారి, ఉప్పునుంతల చౌరస్తా, లింగాలచౌరస్తాలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పార్కింగ్ కు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని, పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం, కొన్ని ఖాళీప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ పల్లె శ్రీనివాసులు తెలిపారు.

శ్రీశైలం హుండీలో నగదు చోరీ

శ్రీశైలం, మే 5 : శ్రీశైల మహా క్షేత్రంలో స్వామివారి గర్భాలయ హుండీ నుంచి నగదు అపహరణకు గురైంది.. చోరీకి పాల్పడిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. సీఐ ప్రసాదరావు కథనం మేరకు.. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలానికి చెందిన సంగన మోని రమేశ్, ఏపీలోని అనంతపురం జిల్లా ఉరవ కొండకు చెందిన లక్ష్మితో సహజీవనం చేస్తూ శ్రీశైలం ప్రాంతంలోనే ఉంటున్నారు. ఈనెల ఒకటో తేదీన ఉదయం ఉచిత దర్శనం క్యూలైన్ ద్వారా ఆలయ ప్రవేశం చేసి రత్నగర్భ గణపతికి ఎదురుగా ఉన్న క్లాత్ హుండీ నుంచి రూ.10 వేలకు పైగా డబ్బును దొంగలించారు. విషయం తెలుసుకున్న ఆలయాధికారులు సీసీ కెమెరాల్లో గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులకు అనుమానాస్పదంగా ఉన్న వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా.. ఇప్పటికే రెండుసార్లు హుండీ నుంచి డబ్బు దొంగిలించినట్లు వారు అంగీకరించారు. వీరినుంచి నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ప్రసాదరావు తెలిపారు.

భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

మల్లేశ్వరంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

పెంట్లవెల్లి, మే 5 : భూ సమస్యలు ఉన్న రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించి భూ భారతి చట్టం అమలులో భాగంగా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి రసీదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారి పేర్కొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. పెంట్లవెల్లి మండలాన్ని పైలట్ ప్రాతిపాదికన ఎంపిక చేసి గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యు సదస్సుల్లో భూ రికర్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్యలను పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో బన్సీలాల్,తాసీల్దార్లు విజయ్ కుమార్,జయసింహ్మ,తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా

వెల్దండ, మే 5 : మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల లింగమ్మ సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు తగ్గుల కొండలయాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ భ్యులకు రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో చిన్న సైదయ్య, మార్కండేయ, శ్రీను, బాలు, శివ, శ్రీకాంత్, అంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

యాచకుడి మృతి

కల్వకుర్తి, మే 5 : కల్వకుర్తి పట్టణంలోని అశోక్ సినిమాహాల్ సమీపంలో సోమవారం యాచకుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసుల మృతి చెందిన యాచకుడి వివరాలు తెలుసుకున్నారు. వంగూర్ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శంకరప్ప (60)గా గుర్తించారు. బంధువులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

అమ్రాబాద్, మే 5 : రాజీవ్ యువవికాసం లబ్ధిదారులకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్ సోమవారం తెలిపారు. 7వ తేదీన మైనార్టీ కార్పొరేషన్, 8వ తేదీన ఎస్టీ కార్పొరేషన్, 9వ తేదీన బీసీ కార్పొరేషన్, 12వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఉదయం 10:30 ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

తిమ్మాజిపేటలో

తిమ్మాజిపేట, మే 5 : యువవికాసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మిదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తులు ఇచ్చిన పోతిరెడ్డిపల్లి వెంకాయపల్లి, బావాజీపల్లి, కోడుపర్తి గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ అభ్యర్థులందరు సర్టిఫికెట్లతో ఉదయం 9.30 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయానికి రావాలన్నారు.

ఆరోగ్య భద్రతకు భరోసా

వెల్దండ, మే 5 : సీఎం సహాయనిధి పథకం ఆరోగ్య భద్రతకు భరోసా అని కంటోన్‌పల్లి మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ అన్నారు. గ్రామానికి చెందిన వెంకటయ్య, ప్రేమలత సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంకటయ్యకు రూ.21వేలు, ప్రేమలతకు రూ.34వేలు మంజూరు చేశారు.

వంగూరు డీటీగా సుదర్శన్‌రెడ్డి

వంగూరు, మే 5 : వంగూరు తాసీల్దార్ కార్యాలయ నూతన డీటీగా సుదర్శన్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డీటీ వెంకటరమణ నాగర్‌కర్నూల్ డీటీగా బదిలీ కావడంతో అక్కడ పని చేస్తున్న డీటీ సుదర్శన్ రెడ్డి వంగూరుకు బదిలీపై వచ్చారు.

మండల టాపర్లకు సన్మానం

ఊర్కొండ, మే 5 : మండల పరిధిలోని ఊర్కొండపేట జెడ్పీఉన్నత పాఠశాలలో మండల టాప్ ర్యాంకు సాధించిన నవ్య525, వాణి507, అక్షిత494 మార్కులు సాధించారు. మండలంలో టాప్ ర్యాంకులు పాఠశాల నుంచి రావడంతో సంతోషంగా ఉన్నదని హెచ్ఎం ఆనంద్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్, పర్వతాలు, ఇబ్రహీం పాల్గొన్నారు.

కడుపునొప్పితో యువకుడు మృతి

బల్మూర్, మే 5 : మండలంలోని జినుకుంట గ్రామంలో సోమవారం ఉదయంతో కడుపు నొప్పి రావడంతో అచ్చంపేట దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే కుర్మయ్య(23) మృతి చెందాడు. నొప్పి అధిక కావడంతో కుటుంబసభ్యులు గమనించి దవాఖానకు తరలిస్తుండగానే మార్గ మధ్యలోనే యువకుడు మృతి చెందాడు. భార్యసాయమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ భ్యులు తదితరులు కోరారు.

ఫోర్జరీ సంతకంతో ఆస్తి కాజేత

కలెక్టర్‌కు బాధితురాలి ఫిర్యాదు

నాగర్‌కర్నూల్ రూరల్, మే 5 : ఫోర్జరీ సంతకాలు, నకిలీ వీలునామా ధ్రువపత్రాలను సృష్టించి తనకు రావాల్సిన ఆస్తిని మోసపూరితంగా స్వాధీనం చేసుకున్నాడంటూ హైదరాబాద్ నివాసి అంకాల అనితరాణి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా.. తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన అంకాల అని తారాణి సొంత అన్న సుధీర్‌రెడ్డి ఫోర్జరీ సంతకాలతో దొంగ వీలునామా ధ్రువపత్రాలు సృష్టించి తనకు రావాల్సిన ఆస్తిలో భాగాన్ని అక్రమంగా స్వాధీన పర్చుకున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంపై తగు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే ఈ ఫోర్జరీకి సహకరించిన అధికారులపై పలువురు వ్యక్తులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే విషయంపై నాగర్‌కర్నూల్ ఆర్డీవోకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

సృజనాత్మకతను వెలికి తీయాలి

లింగాల,మే 5 : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ట్యూటర్లు కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. సోమవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి తన ఇద్దరు పిల్లలను శిక్షణ తరగతుల్లో చేర్పించారు. కార్యక్రమంలో ట్యూటర్లు శ్రావణ్‌కుమార్,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ మల్లురవి

- రైతు అవగాహన సదస్సులో ఎంపీ మల్లురవి

వంగూరు, మే 5 : వ్యవసాయానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఎంపీ మల్లురవి పేర్కొన్నారు. రైతుముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా వానకాలం సాగుపై 45రోజుల అవగాహన కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుంది. కొండారెడ్డిపల్లి ఎంపీ మల్లురవి, వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకే వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ పరిశోధన సంచాలకుడు డా.బాల్‌రాం, డా.సుధాకర్ రెడ్డితో పాటు డీఏవో చంద్రశేఖర్, ఉద్యానవనశాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్, మార్కెట్ వైస్‌చైర్మన్ పండిత్‌రావు, ఏవో ప్రియదర్శిని తో తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న శ్రీనివాసులు

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

కోడేరు, మే 5 : రైస్‌మిల్లుల యజమానులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా మిల్లర్లు కూడా మొత్తం తరుగుపేరుతో క్వింటాకు 4నుంచి 6కిలోలు కోత విధించే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరిపై వెంటనే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కలెక్టర్ చర్యలు తీసుకొని కొనుగోలు కేంద్రాల్లో కాంటా చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో కూడా ఖాళీబస్తా 550 గ్రాములు ఉన్నదని 40 కిలోల బస్తాకు కిలో 300గ్రాముల చొప్పున క్వింటాకు 3కిలోల 250 గ్రాములు అదనంగా కాంటాలు వేస్తున్నారన్నారు. మరికొన్నిచోట్ల 2కిలోలు అదనంగా తూకం వేస్తున్నారన్నారు. కోడేరు ఐకేపీలో 15 రోజులుగా ధాన్యాన్ని ఆరబోస్తున్నా తూకాలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో నాగయ్య, విష్ణు, శివమ్మ, అక్కమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీఈవో రమేశ్‌కుమార్

కల్వకుర్తి, మే 5 : విజ్ఞానంతో పాటు విషయజ్ఞానం, వినోదం పొందేందుకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం జిల్లాస్థాయి బాలికల రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంప్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి డీఈవో ప్రారంభించారు. సమ్మర్‌క్యాంపులో స్పోకెన్ ఇంగ్లిష్, స్పీడ్‌మాథ్స్, డ్యాన్స్, మ్యూజిక్, యోగా, మెడిటేషన్, కంప్యూటర్, కోడింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారని చెప్పారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీసీడీవో శోభారాణి, ఎంఈవో శంకర్‌నాయక్, కల్వకుర్తి కస్తూర్బా ప్రత్యేక అధికారి రమాదేవితో పాటు జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల ప్రత్యేకాధికారులు,

వెల్దండలో..

వెల్దండ, మే 5 : ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్‌క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో చంద్రుడు అన్నారు. సోమవారం బాలుర పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్ పెద్దాపూర్ పాఠశాలలో సమ్మర్‌క్యాంప్‌ను ఎంఈవో చంద్రుడు ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్ జహంగీర్ తదితరులు ఉన్నారు.

తెలకపల్లిలో..

నాగర్‌కర్నూల్ రూరల్, మే 5 : తెలకపల్లిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వేసవి శిబిరంలో కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్ట్‌క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలు ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్, ఆనంద్, రమేశ్, కొమ్ము ఆనంద్, కాశీనాథ్, వెంకటేశ్, రేనయ్య పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ ప్రారంభం

కొల్లాపూర్‌రూరల్, మే 5 : పట్టణంలోని జెడ్పీ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో సమ్మర్‌క్యాంప్‌ను ఎంఈవో ఇమాన్యూయల్ ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, కృష్ణమోహన్, రాజు, నరేందర్ రెడ్డి, బాలయ్య, సతీశ్, సుధాకర్‌సింగ్, రాము, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి

చారకొండ, మే 5 : విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలని తాసీల్దార్ సునిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జెడ్పీఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంపీడీవో ఇసాక్‌కూస్సేన్, ఎస్సై శంషొద్దీన్‌తో కలిసి తాసీల్దార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి, ఏపీవో లక్ష్మయ్య పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 5 : సమయాన్ని వృథా చేయకుండా భవిష్యత్‌లో రాణించవచ్చనే సంకల్పంతో వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఎంఈవో సత్యనారాయణ శెట్టి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.

జాడలేని వేసవి శిబిరాలు..

- తూతూమంత్రంగా బిస్కెట్లు పంపిణీ

కోడేరులో విద్యార్థులకు బిస్కెట్లు అందజేసిన దృశ్యం

కోడేరు, మే 5 : సోమవారం నుంచి వేసవి శిబిరాలకు పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు బిస్కెట్లు ఇచ్చి పంపించి చేతులు దులుపుకున్నవైనం మండల కేంద్రంలో సోమవారం వెలుగుచూసింది. కోడేరులో బిస్కెట్లు సరిచేసి పంపగా మండలంలోని రాజాపూర్ ఉన్నత పాఠశాలలో మాత్రం పాఠశాలనే తెరవకపోవడంతో వేసవి శిబిరం కోసం వచ్చిన విద్యార్థులు ఇంటికి తిరిగొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు పలు శిక్షణలు ఇవ్వాల్సి ఉంది. మండలంలోని కోడేరు, రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం కారణంగా వేసవి శిబిరాలు తూతూ మంత్రంగా ప్రారంభమయ్యాయని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లావిద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి శిబిరాలు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాజాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్మానుష్యంగా పాఠశాల

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి, మే 5 : మండలంలోని బెక్కెర గ్రామానికి చెందిన బాలమ్మ కుటుంబానికి సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. బాలమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ ఆర్థికసాయం అందజేయాలని బీఆర్ఎస్ నాయకులను ఆదేశించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, బీఆర్ఎస్ నాయకుడు శేఖర్ గౌడ్ పరశరాములు, వీరయ్య, కేశవులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ఎలికట్ట గ్రామంలో నిర్మిస్తున్న లక్ష్మీచెన్న కేశవస్వామి ఆలయ నిర్మాణానికి 150బస్తాల సిమెంట్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భీమయ్య, కేశవులు, రవి, మహేశ్, ఆంజనేయులు, చెన్నయ్య, మల్లేశ్, చిన్నయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

పెద్దకొత్తపల్లి, మే 5 : ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రైతులు పండించిన ధాన్యం కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటకు బోనస్ ఇస్తామని పేర్కొందని కానీ ఆచరణలో మాత్రం ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయ